# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 24.10.2018.**

## పగలు మరియు రాత్రి సమయాల్లో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు నిందితులు అరెస్ట్

*వీరి వద్ద నుండి 10 నేరాల్లో రూ.20 లక్షలు విలువ చేసే బంగారం, వెండి, మరియు నగదు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్‌జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పగలు మరియు రాత్రి సమయాల్లో ఇళ్ళతాళాలు పగలకొట్టి దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.24.10.2018న సత్యన్నారాయణపురం క్రైమ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలాచారి వీధిలో సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరిద్దరు పాత నేరస్థులుగా, ఇద్దరు నిందితులు పగలు మరియు రాత్రి వేళల్లో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వీరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 10 కేసులలో 620 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కేజీల 300 గ్రాముల వెండి, రూ.2 లక్షల 7 వేలు నగదు మరియు సెల్‌ఫోన్ మొత్తం సుమారు రూ.20 లక్షలు విలుగల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... 1) తూర్పుగోదావరి జిల్లా, పి-గన్నవరం, మానేపల్లికి చెందిన ఉండి శివసుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు(41), ఐ.టి.ఐ వరకు చదువుకుని దేవాలయాల్లో పూజారిగా పురోహిత్యం చేసేవాడు. ఇతను గతంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లా మరియు విజయవాడ నగరాలలో దొంగతనం కేసులలో అరెస్టు కాబడినాడు. ఇతనిపై పశ్చిమగోదావరి జిల్లా సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో సస్పెక్ట్ షీటు కలదు. 2) తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం మండలం, కోమరాజు లంకకు చెందిన గుర్రాల దుర్గా సాయి(20) 10వ తరగతి వరకు చదివి మానేసిన తరువాత కూలిపనులు చేసి మానివేసి ప్రస్తుతం జర్సి పాల డైరీలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండగా వీరిద్దరు స్నేహితులు వీరిద్దరు చెడు వ్యసనాలకు అలవాటు పడి వాటిని తీర్చుకోను నిమిత్తం తేలికగా డబ్బులు సంపాదించాని దొంగతనాలు చేయడం ప్రారంభించారు, ఈ క్రమంలో వీరిద్దరు వివిధ దొంగతనాలు చేయడం ద్వారా అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత వీరిద్దరు కలసి గుంటూరు జిల్లాలో-1 నేరం, తూర్పుగోదావరి జిల్లాలో-2 నేరాలు మరియు విజయవాడ పరిధిలో-7 నేరాలు పాల్పడినట్లు వెల్లడి అయినది.

(మిగతాది తరువాత పేజీలో)

**విజయవాడలో పాల్పడిన దొంగతనాల వివరాలు:**

1) ది.24.01.2018న సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో భగత్‌సింగ్ రోడ్డు, ముత్యాలమ్మపాడులోని ఒక ఇంటిలో పగటి సమయంలో ఇద్దరు కలసి దొంగతనానికి పాల్పడ్డారు.
2) ది.05.04.2018న సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో రైల్వే క్వార్టర్ సమీపంలో ఒక ఇంటిలో పగటి సమయంలో దొంగతనానికి పాల్పడ్డారు.
3) ది.05.07.2018న సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కేదరేశ్వరీపేట మూడవ లైనులో ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.
4) ది.08.09.2018న సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నర్రావారి వీధిలోని ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.
5) ది.20.05.2018న అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కె.ఎల్.రావు రోడ్డులోని ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.
6) ది.11.08.2018న నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో కండ్రిక కాలనీలోని ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.
7) ది.02.08.2018న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో గుణదల, ఇ.ఎస్.ఐ హాస్పటల్ సమీపంలోని ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.

**గుంటూరు జిల్లాలో పాల్పడిన దొంగతనాల వివరాలు:**

1) ది.17.01.2018న గుంటూరు జిల్లా, తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉండవల్లి గ్రామంలో ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.

**తూర్పుగోదావరి జిల్లాలో పాల్పడిన దొంగతనాల వివరాలు:**

1) ది.14.02.2018న తూర్పుగోదావరి జిల్లా, మురముళ్ళ పరిధిలో ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.

**రాజమండ్రి అర్భన్ పరిధిలో పాల్పడిన దొంగతనాల వివరాలు:**

1) ది.10.05.2018న రాజమండ్రి అర్భన్ రంగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు.

జరిగిన పది దొంగతనాలపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, 10 కేసులలో 620 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కేజీల 300 గ్రాముల వెండి, రూ.2 లక్షల 7 వేలు నగదు మరియు సెల్‌ఫోన్ మొత్తం సుమారు రూ.20 లక్షలు విలుగల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--